మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076



# మనం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి - మంచిర్యాల - కొమురంభీమ్

శనివారం | 2 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 5


బీసీ చేయూత నిరంతర ప్రక్రియ

కులవృత్తులు, చేతి వృత్తులు అభివృద్ధి చెందాలి

మంత్రి గంగుల కమలాకర్

నియోజక వర్గానికి చెందిన

705 మందికి చెక్కుల పంపిణీ




# బీసీ చేయూతతో వర్కర్ ఓనర్ కావాలి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 1(మనం న్యూస్): కనుమరుగైన కులవృత్తులు, చేతివృత్తులను కాపాడనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ అందిస్తున్న లక్ష రూపాయలతో వర్కర్లు ఓనర్లుగా మారాలని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాలకు కులవృత్తులు, చేతివృత్తుల వారికి 1లక్ష రూపాయల ప్రభుత్వ సాయం బీసీ చేయూత పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరస రఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం కులవృత్తులకు సరైన ఆదరణ కల్పించకపోవడంతో ఉపాది కరువై ఉన్న ఊరిని, నమ్ముకున్న వృత్తిని వదిలి బోంబాయి, ఇతర ప్రాంతాలకు వలసపోయి కూలీ పనులు చేసుకునే స్థితులు ఉండే వన్నారు. ఏదైన సంస్థను ప్రారంబించాలంటే చెప్పులు అరిగేలా తిరిగిన సరైన ప్రోత్సాహం, ఆర్థిక చేయూతనందించే స్థితి లేకపోయిందని గుర్తుచేశారు. అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆటోమెటిక్ యంత్రాలతో వృత్తితో ఏమాత్రం సంబందంలేని వారు కూడా ప్రవేశించడంతో కులవృత్తుల ధ్వంసం అయి క్రమంగా కనుమరుగవుతున్నాయన్నారు. రాష్ట్రంలో నానాటికి కనుమరుగవుతు నిరాదారణకు గురవుతున్న కులవృత్తులకు పునర్జీవనం అందిస్తూ, కులవృత్తులపై ఆదారపడ్డ వెనకబడిన కులాల వారికి బ్యాంకు మిగతా 2లో..

## జమిలి ఎన్నికలంటూ కొత్త రాగం ఎత్తుకున్న బీజేపీ




ఎన్నికలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్1( మనం న్యూస్): జమిలి ఎన్నికలంటూ బీజేపీ కొత్త రాగం ఎత్తుకున్నదని ,రానున్న ఎన్నికల్లో పొత్తులు ఎలా ఉన్నా సీపీఐ శ్రేణులు అందుకు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శుక్రవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లోకరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, జగిత్యాల,రాజన్న సిరిసిల్ల, హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలకు పైబడి దేశంలో బీజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న మిగతా 2లో..

## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

2లో



# బీసీ చేయూతతో వర్కర్ ఓనర్ కావాలి

మొదటి పేజీ తరువాయి..

లింకేజి, వాయిదాలు లేదా మిత్తి రూపంలో గాని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా కులవృత్తులకు చేయూతనిచ్చే కార్యక్రమం ద్వారా 1 లక్షరూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ లక్ష రూపాయలు దుర్వినియోగం కాకుండా కలెక్టర్ ల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. దీనిలో దళారులు గాని, మధ్యవర్తులు ఎవరు ఉండరని, ఎక్కడైన ఎవరైన ఈ పథకం కోరకు డబ్బులు అడిగిన, ఇచ్చినట్లు తెలిపిన, వెంటనే వారికి రద్దుచేసి అర్హుడైన మరో లబ్దిదారునికి ఈ పథకాన్ని వర్తింపజేస్తామని మంత్రి తెలిపారు. బిసి చేయూత ఒక్క సారితో ముగిసిపోయోది కాదని, కళ్యాణలక్ష్మి ,షాదిముబారక్, గృహలక్ష్మి పథకాల లాగా నిరంతర ప్రక్రియ అని ప్రతినెల లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణాలో ప్రప్రథమంగా కులవృత్తులపై ఆదారప డి జీవిస్తున్న వారికి విద్యుత్ సబ్సిడీలు కూడా అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధితో గూగుల్ వంటి సంస్థలు తెలంగాణకు రావడంతో ఉపాది అవకాశాలు కూడా పెరిగాయన్నారు. దేశంలోనే తెలంగాణ గోప్ప రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కరీంనగర్ నియోజకవర్గం లోని 705 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ డాః బి. గోపి మాట్లాడుతూ, జిల్లాలో 1700 మంది లబ్దిదారులకు పథకం ద్వారా లబ్ది చేకూర్చడం జరిగిందని, మిగిలిన అర్హులైన వారిని గుర్తించి వారికి కూడా ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగు



తుందని తెలిపారు. బీసీ చేయూతతో లబ్ధిదారులు తమ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. కులవృత్తులు అభివృద్ధి చెంది లబ్ది చేకూరేలా రూపొందించిన ఈ పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్,డిప్యూటి మేయర్ చల్లా స్వరూప రాణి హరిశంకర్, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ పోన్నం అనీల్ కుమార్ గౌడ్ , మార్కెట్ కమిటి చైర్మన్ రెడ్డవేణి మదు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు,జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ఎంపిపి తిప్పర్తి లక్ష్మయ్య,పిల్లి శ్రీలత,జడ్పిటిసిలు, కార్పోరేటర్లు,సర్పంచ్ లు, కోఆప్షన్ సభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## మాజీ ఎంపీ పొన్నంను సత్కరించిన అభిమానులు



కరీంనగర్ ,సెప్టెంబర్1( మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కమిటీ చెర్మన్ గా నియమితులైన కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నిస్థానిక 24 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు. మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో 24 వ డివిజన్ సీనియర్ నాయకులు మహమ్మద్ అంజాద్ భాయ్, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ సర్వర్, సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ అక్బర్, వాజీద్, సాదిక్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సయ్యద్ సమీర్ పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన రవీందర్ గొట్టిముక్కుల



కరీంనగర్ ,సెప్టెంబర్1( మనం న్యూస్): ఇంపాక్ట్ సంస్థ ఆద్వర్యంలో 30 మందికి 30 రోజుల పాటు ఆన్లైన్ ద్వారా ఉపన్యాస, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వగా అందులో అత్యుత్తమ ప్రతిభ చూపిన 28 మందికి ఆఫ్లైన్ ద్వారా రెండు రోజుల పాటు కరీంనగర్ 'వి' కన్వెన్షన్ నందు శిక్షణ ఇవ్వగా అందులో తాను ఒకరినని కరీంనగర్ లో కేక్స్ అండ్ బేక్స్ కు చెందిన రవీందర్ గొట్టిముక్కుల తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండర్ గురూజీ గంపా నాగేశ్వరరావు గారి ఆశీస్సులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పన్నగారి వెంకటరావు ౧ ఆధ్వర్యంలో కుతాడి తిరుపతి ఇంఛార్జి గా వ్యవహరించిన శిక్షణ లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన తనతో పాటు మరికొంత మందికి అప్పన్నగారి వెంకటరావు చేతుల మీదుగా జ్ఞాపిక, ధృవపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా రవీందర్ గొట్టిముక్కుల మాట్లాడుతూ శిక్షణ లో తనకు అన్ని విధాలా సహకరించిన ట్రైనర్స్ పిన్నం రవికుమార్, కె.అనిత, రాజేందర్ బోండ్ల,లక్ష్మణ్ కుమార్ గొల్ల, కె.వసంత,సయ్యం సాయి బాబు,ఆవుల సుధాకర్, గంగుల శ్రీ కర్,దూసా శ్రీనివాస్,అంకం రవి,జాహ్నవి, కవిత మొదలగు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని వినతి



ఇల్లంతకుంట సెప్టెంబర్ 1 ( మనం న్యూస్ ) మండలములోని విద్యాశాఖ లో సమగ్ర శిక్ష ఉద్యోగులను పేర్మినెంట్ చేయాలనీ ,అప్పటి వరకు పే స్కెల్ అమలు చేయాలనీ లేనిపక్షంలో దశల వారీగా నిరసనలు నిరాహార దీక్షలు చేస్తామని మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల జాక్ అధ్యక్షులు మల్లేశం , ప్రధాన కార్యదర్శి రేణుక , ఉపాధ్యక్షులు నర్సయ్య , గౌరవాధ్యక్షులు భాగ్య ,కోశాధికారి హేమ ,సలహాదారు మానిశ్వరి , పాల్గొన్నారు.



## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 1( మనం న్యూస్): జిల్లాలో 18 సంలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2వ ఓటరు జాబితా సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం - 2023లో భాగంగా నూతన ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితా లో మార్పులు, సవరణలు, తొలగింపులకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఆయా మండలాల తహశిల్దార్లు సమన్వయంతో దరఖాస్తులను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ నెల 2, 3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జిల్లాలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంలు నిండి వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు.సంబంధిత 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉ ంటాయని తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా చేసుకోవచ్చని, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు ఫారం-6, మార్పులు, చేర్పులు, సవరణల కొరకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు అన్ని పోలింగ్ కేంద్రాలలో / బూత్ స్థాయి అధికారులు / సహాయ ఓటరు నమోదు అధికారి ఓటరు నమోదు అధికారి / జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో, ఉ దయం 10.30 గంల నుండి సాయంత్రం 5 గంల వరకు టోల్ ఫ్రీ నం. 1950లో సంప్రదించవచ్చని, పటిష్టమైన ఓటరు జాబితా తయారీకి సహకరించాలని తెలిపారు.

## జమిలి ఎన్నికలంటూ కొత్త రాగం ఎత్తుకున్న బీజేపీ

మొదటి పేజీ తరువాయి..

ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో అస్థిరత ఏర్పడిందని,దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించడమే కాకుండా ప్రభుత్వ రంగసంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పరిపాలన కొనసాగించడం మతోన్మాదాన్ని పెంచి పోషించడం కులాల మధ్య మనుషుల మధ్య చిచ్చు పెట్టడం రెండు దఫాల బీజేపీ పాలనలో అనేకమంది మేధావులను,జర్నలిస్టులను పొట్టనపెట్టుకున్నదని,దళిత,గిరిజన,మైనారిటీ లపై దాడుకు పాల్పడవుతున్నదన్నారు. బీజేపి ని గద్దెదించేందుకు ప్రగతిశీల,ప్రజాతంత్ర, వామపక్ష,లౌకిక శక్తుల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉన్న మెజార్టీ ప్రతిపక్షాలన్ని కలిసి ఇండియా కూటమి ఏర్పడిందని,కూటమి ఏర్పడినప్పటి నుండి బీజేపి కి వణుకు పుట్టిందని తెలిపారు.ఇప్పుడు కొత్తగా దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరపాలని కొత్త రాగం తీయడం దానికి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిద్ ఆధ్వర్యంలో కమిటీ వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రజల దృష్టిని మరల్చడానికి బీజేపి కుట్రలు పన్నుతుందని దేశ ప్రజలు గమనించాలని రానున్న రోజుల్లో బీజేపీని అధికారంలోకి రాకుండా చేయాలని చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. దేశంలో బీజేపి ని నిలువరించడానికి జాతీయ పార్టీ సూచన మేరకు కాంగ్రెస్ తో సంప్రదింపులు జరుగుతున్నాయని కానీ అవి పూర్తిస్థాయిలో జరగలేదని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోటీ చేసే స్థానాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కార్యకర్తలు,నాయకులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్11 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరపాలన్నారు. నాటి సాయుధ పోరాట అమరుల స్మారక స్థూపాల వద్ద నివాళ్ళర్పించి వారి త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తామని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలోపెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్,కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి,హనుమకొండ,రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్,కర్రె భిక్షపతి,తాండ్ర సదానందం,గుంటి వేణు,వెన్న సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి,గడిపె మల్లేష్,గోషిక మోహన్,ఆదరి శ్రీనివాస్,కసిరెడ్డి మణికంఠ రెడ్డి,భారత జాతీయ మహిళా సమాఖ్య కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు,ప్రధాన కార్యదర్శులు కిన్నెర మల్లవ్వ,గూడ పద్మ,మంచాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు₹

## డిప్యూటీ సూపరింటెండెంట్‌కు సన్మానం



మంచిర్యాల,01, సెప్టెంబర్ : ( మనం న్యూస్ ) :శ్రీరాంపూర్ ఏరియా మెన్ ఏరియా స్టోర్ లో దీర్ఘ కాలంగా పనిచేసి ఆగస్టు 31న పదవి విరమణ పొందిన డిప్యూటీ సూపరింటెండెంట్ వి. హన్మంత రావు ను ఏరియా సింగరేణి కాలరీస్ క్లరికల్ (సిక్కా ) ఘనంగా పదవీ వీడ్కోలు సన్మానం చేశారు. సౌమ్యుడు, కష్ట పడి చేసి సింగరేణి కి సేవలు అందించారని అందరుహన్మాంతరావును కొనియాడారు.. ఈ సన్మానం కార్యక్రమం లో కేంద్ర కమిటీఉపాధ్యక్షులు సమ్మయ్య, జిల్లాల రవి, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి వారోత్సవాలు ప్రారంభం




మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 1 మనం న్యూస్:అంతర్జాతీయ వాసవి క్లబ్ ను స్థాపించిన కే సి గుప్తా జయంతి ఉత్సవం సందర్భంగా వాసవి వారోత్సవాలను మంచిర్యాల వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. వారం రోజులపాటు నిర్వహించే వివిధ సేవా కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మంచిర్యాల వాసవి క్లబ్, వనిత క్లబ్, కపుల్స్ క్లబ్, యూత్ క్లబ్ సంయుక్తంగా శ్రేయోభిలాషి దాతలు, గోల్డెన్ స్టార్, సిల్వర్ స్టార్ దాతలను సత్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు ముక్త శ్రీనివాస్ మాట్లాడుతూఅంతర్జాతీయ స్థాయిలో వాసవి క్లబ్ ను కేసి గుప్తా జయంతిని పురస్కరించుకొని వాసవి క్లబ్ స్థాయిలో వివిధ రకాల సేవా కార్యక్రమాలతో కూడిన వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నిరుపేద విద్యార్థులకు పుస్తకాలను నోట్ బుక్స్ ను అందజేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సరస్వతీ పథకం కోసం శాశ్వత నిధిని సమకూర్చిన గోల్డెన్ స్టార్, సిల్వర్ స్టార్ దాతలను సత్కరించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులను సత్కరించుకోవడం, వృద్ధాశ్రమాలు అనాధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు, ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ తరగతులు, ఉపాధ్యాయ దినోత్సవం, జర్నలిస్టు డే తోపాటు గో సేవా కార్యక్రమాలను ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. మొదటిరోజు కార్యక్రమం సందర్భంగా గోల్డెన్ స్టార్ దాత గవర్నర్ కొండ చంద్రశేఖర్, సిల్వర్ స్టార్ దాతలు అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు ముక్త శ్రీనివాస్, అంతర్జాతీయ మల్టిపుల్ ఉపాధ్యక్షుడు కటకం హరీష్, క్యాబినెట్ సెక్రటరీ అప్పాల శ్రీధర్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుల్లూరి బాలమోహన్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాచర్ల చంద్రశేఖర్, పల్ల కిరణ్ కుమార్, అలాగే శ్రేయోభిలాషి దాతలు వాసవి క్లబ్ అంతర్జాతీయ మల్టిపుల్ ఉపాధ్యక్షుడు కటకం హరీష్, కండే ఓం నమశ్శివాయాలను వాసవి క్లబ్స్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రెటరీ కాచం సతీష్, జోన్ చైర్మన్ లు కేశెట్టి వంశీకృష్ణ, గౌరిశెట్టి ధనలక్ష్మి, వాసవి క్లబ్ అధ్యక్షుడు నలమాసు ప్రవీణ్, కార్యదర్శి ఎర్రం వెంకటేష్, కోశాధికారి చిలువేరు మహేష్, వనిత క్లబ్ అధ్యక్షురాలు మోటూరి సరిత, కార్యదర్శి రేణిగుంట్ల స్వప్న, కోశాధికారి బోనగిరి లావణ్య, కపుల్స్ క్లబ్ అధ్యక్షులు అయిత శ్రీనివాస్, కార్యదర్శి చిటుమల్ల శ్రీనివాస్, కోశాధికారి కొడిత్యాల వీర వెంకట వరప్రసాద్, యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపల్లి సాయి వర్ధన్, కోశాధికారి సంక శివ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసి-2 లో కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభించిన ఆర్జీ-3 ఏరియా జీఎంఎన్ సుధాకరరావు



రామగిరి,సెప్టెంబర్ 01 మనం న్యూస్ : ఆర్జీ-3 ఏరియాలోని ఓసి-2 ఉపరితల గని ఉద్యోగులకు గుండె పని తీరు,సంబంధిత వ్యాధుల నిర్ధారణకు రామగుండం ఏరియా ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు ను ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కరోనా వైరస్ ప్రభావం తర్వాత వయసుతో సంబంధం లేకుండా చాలా మంది గుండెపోటుతో మరణిస్తున్నారని,మారుతున్న జీవనశైలి, ఆహార అలవాట్లు దీనికి ప్రధాన కారణమని ఆయన తెలిపారు. ఇటువంటి స్క్రీనింగ్ క్యాంపుల ద్వారా పరీక్షలు చేయించుకోవడం వల్ల ఏవైనా గుండె సంబంధిత సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి ప్రాణహాని నుండి బయట పడవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని అందరు ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఏరియా ఆసుపత్రి డిసి ఎంఒ కిరణ్ రాజ్,ఏరియా భద్రత అధికారి వెంకట రమణ,గని మేనేజర్ కెవి రామారావు,ప్రాజెక్టు ఇంజనీర్ నాగరాజు,పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి,టిబిజికె యస్ .ఉపాధ్యక్షులు గౌతమ్ శంకరయ్య, అధికారుల సంఘం ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు ,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.




# అమృత వాటిక నిర్మాణానికి మట్టి సేకరణ




గోదావరిఖని,నవంబర్ 1 (మనం న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మాణానికి గోదావరిఖనిలో బిజెపి నాయకులు మట్టి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేరీ మట్టి మేరా దేశ్...ఆజాద్ అమృత్ మహోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి దేశంలోని ప్రతి గ్రామం నుండి మట్టి సేకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే,మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమరపు సత్యనారాయణ సూచన మేరకు. రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ ఆధ్వర్యంలో జనగామ మండలం 10వ డివిజన్ శ్రీరామనగర్ లోని కోదండ రామాలయం మధు అయ్యగారు, శివాలయం శేఖర్ అయ్యగారి గృహం నుండి మట్టి సేకరణ కార్యక్రమం ప్రారంభించినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోని మండలాలు, డివిజన్లు,గ్రామాలలో ఇంటింటికి మట్టిని సేకరించి రాష్ట్ర పార్టీకి పంపియడం జరుగుతుందని తెలిపారు.అయోధ్య రామ మందిరం ఆవరణలో సేకరించిన మట్టిని చల్లి అమృత వాటికల నిర్మాణాలకు, దేశంలోని హిందూ బంధువులందరినీ,ప్రజలను పాలు పంచుకుని దైవ కృపకు మన వంతుగా సహకరించే విధంగా చేయడం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పంతో పునుకున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ,కార్పొరేటర్ దుబ్బాసి లలిత మల్లేష్,నాయకులు గాండ్ల ధరంపురి, రాచకొండ కోటేశ్వర్ ,మిట్టపల్లి సతీష్ కుమార్, డేవిడ్ రాజ్, సాగి కిషన్ రావు,జూపూడి అమరేందర్రావు, మామిడి వీరేశం, భాష బోయిన వాసు, పంగ రవి,బండి రాము,కొమ్ము శ్రీనివాస్, మల్లేష్ యాదవ్,మాదాసు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్న ట్రస్మా



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 01 (మనం న్యూస్):రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే 120 మంది ఉత్తమ ఉపాధ్యాయులు,ఉత్తమ ఉపాధ్యాయురాలులను ట్రస్మా అధ్వర్యంలో సన్మానించడం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్,మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ,జెడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి,గంథాలయ చైర్మన్ ప్రవీణ్,మంచిర్యాల డిఈఓ యాదయ్య,ఎంఈఓ పోచయ్య,మందమర్రి జియం మనోహర్ లు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెత్తుల రాజేంద్రపాణి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,నస్పూర్ కార్యదర్శి మైదం రామకృష్ణ,ట్రెజరర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సెల్ అధ్యక్షునికి సన్మానం



మంచిర్యాల 1 సెప్టెంబర్(మనం న్యూస్ ): మంచిర్యాల బిఆర్ఎస్. నూతన మైనారిటీ సెల్ అధ్యక్షునిగా ఎన్నికైన ఖాజాఅంజత్ ఖాన్ ను ఏ. సి. సి. కి చెందిన రిజ్వాన్ మజీద్ ముస్లింలు శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ముస్లింసోదరులు మోయిన్, జలీల్ మిర్జా, ఖలీల్ మిర్జా, సర్వర్ ఖాన్,ప్యూజెలోద్ధిన్, ఫయాజ్ బెగ్, వహీద్ మరియు11వ వార్డ్ ఇంఛార్జి మాజీ కౌన్సిలర్ ఏడ్ల శంకర్, ఉమకాాంత్, సలిమొద్ధిన్,రఫిక్ అహ్మద్, షహీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన జిల్లా గ్రంథాలయ డైరెక్టర్



రామగిరి,సెప్టెంబర్ 01 మనం న్యూస్ : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో పన్నూరు గ్రామానికి చెందిన తొొట్ల లక్ష్మి,వెంకటే కి పెద్దపల్లి జిల్లా గ్రంథాలయాల డైరెక్టర్ ఇజ్జగిరి రాజు లడ్డు చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ 60,000 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఇజ్జగిరి రాజు మాట్లాడుతూ ఇంట్లో కుటుంబ సభ్యులు అనారోగ్య పాలైతే పరిస్థితి ఏంటో నేను చూసాను అని,పేదలు ఎవరికైన సీఎం రిలీఫ్ ఫండ్ కావాలంటే నేను దగ్గరుండి చేపిస్త అని ఇజ్జగిరి రాజు లడ్డు తెలిపారు. చెక్కులు తీసుకున్నవారు,ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్,ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్,తోట్ల రాజు,కుంట శంకర్‌లు పాల్గొన్నారు.

# బొద్దుల లక్ష్మణ్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని

# ఓదెల పద్మశాలి సంఘం తీర్మానం



ఓదెల,సెప్టెంబర్ 01 మనం న్యూస్ : టికెట్ కేటాయించకపోతే బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయమని తీర్మానం యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి,పెద్దపల్లి బిసి ముద్దుబిడ్డ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ కు పెద్దపల్లి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఓదెల మండల పద్మశాలి సేవా సంఘం తీర్మానించింది. ఈ సందర్భంగా జిల్లా సలహాదారుడు చీకట్ల మొండయ్య,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి,మండల అధ్యక్షుడు పర్వ రామచంద్రం,భీష్మాచారి విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ పెద్దపల్లి నియోజకవర్గంలో కేసీఆర్ సేవాదళం పేరిట బొద్దుల లక్ష్మణ్ తన అనుచరులతో అనేక సేవా కార్యక్రమాలు చేయిస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని నియోజకవర్గంలో 40 వేలకు పైగా తమ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయని రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల పైగా ఓట్లు ఉన్నప్పటికీ కేవలం ఒక్క టికెట్ మాత్రమే పద్మశాలిలకు కేటాయించడం పద్మశాలిలకు అన్యాయం చేశారని ఆరోపించారు. యువతకు ఆదర్శం విద్యావేత్త బొద్దుల లక్ష్మణ్‌కు టిఆర్ఎస్ నుంచి పెద్దపల్లి టికెటు ఇవ్వాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీకి తమ సామాజిక వర్గ ఓట్లు వేసే ప్రసక్తే లేదని సుల్తానాబాద్, జూలపల్లి,ఎలిగేడు,ఓదెల మండలాల్లో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో టిఆర్ఎస్ కు ఓట్లు వేయమని తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. తమ సామాజిక వర్గానికి పింఛన్లు కూడా ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని వాపోయారు. నియోజకవర్గ వ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన అత్యధికంగా ఉన్నప్పటికీ కమ్యూనిటీ హాల్ స్థలాలు కేటాయించకపోవడం చూస్తే పద్మశాలపై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా తెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రామశాఖ అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు,మేర్గు రంగన్న, రామచంద్రం, చంద్రమౌళి,గుండ్లపాల్లి శ్రీనివాస్,క్యాతం వెంకన్న,స్వతంత్ర కుమార్,కామని శ్రీను,లక్ష్మయ్య,సందీప్,పద్మశాలి సంఘం గ్రామశాఖ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌కు వ్యతిరేకంగా నిరసన



సుల్తానాబాద్, సెప్టెంబర్ 03 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో శుక్రవారం పిఆర్‌టియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 01 పెన్షన్ విద్రోహ దిన సందర్భంగా పిఆర్‌టియు మోడల్ స్కూల్స్ వింగ్ తరపున రాష్ట్ర నాయకులు ఆరువ ర ఘునాథ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు,. లెక్చరర్స్ సిపిఎస్ వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జి లను ధరించి సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు అనుముల పోచయ్య, జి.శ్రీనివాస్, రామారావు, పూర్ణచందర్,రాంప్రకాష్,రాకేష్,రజిత,ఫరహీన్,హరిప్రియ,అనురాధ,కృష్ణవేణి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ వార్డు సభ్యుడు మృతి



ఎలిగేడు,సెప్టెంబర్ 01 మనం న్యూస్ : ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కోడూరి వెంకట కేదారి వయస్సు 45అనే మాజీ వార్డు సభ్యుడు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. బంధువుల కథనం ప్రకారం మృతుడు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య స్వప్న,కొడుకు శివ మణికంఠ,కూతురు కాత్యాయని ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## రైతు అవార్డు గ్రహీత బుద్దర్తి బుచ్చయ్యకు ఘన సన్మానం



రామగిరి,సెప్టెంబర్ 01 మనం న్యూస్ : రైతు పడుతున్న కష్టనష్టాలపై లఘు చిత్రాన్ని నటించి,అవార్డ్ ను పొందిన రామగిరి మండలం మాజీ సర్పంచ్,రాజకీయ వేత్త బుద్దర్తి బుచ్చయ్యను శుక్రవారం మంథని మండలనికి చెందిన వెంపడు గ్రామ ఉపసర్పంచ్ శ్యామల కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్‌గా యెనలేని సేవలు అందించి,దేశ స్థాయిలో నిర్మల్ భారత్ పురస్కార్ అవార్డ్ నీ సాధించి,మన సంరక్షణ సమితి చైర్మన్ గాను ప్రజలకు సేవలందించిన బుద్దర్తి బుచ్చయ్య ఇప్పటికీ రాజకీయ వేత్తగా గ్రామ,మండల ప్రజలకు సేవలను అందిస్తూనే,లఘు చిత్రాల ద్వారా రైతుల కష్ట నష్టాలపై సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేస్తూ రాష్ట్ర స్థాయిలో అవార్డ్ పొందిన సందర్భంగా సర్పంచ్ చేదురాల మంగ దామోదర్‌రెడ్డి,కిసాన్సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి, ఆయన చిన్ననాటి మిత్రులు మేకల లింగయ్య,ప్రదీప్, అయిలి లింగమూర్తి,వార్డు మెంబర్ పాషా,కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు,వాసిరెడ్డి,బందరి ప్రసాద్,చేదురాల సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఈటెల



జమ్మికుంట, సెప్టెంబర్22( మనం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీరామ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు ఒల్లాల శ్రీనివాస్ తల్లి వల్లాల బతుకమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను హుజురా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ శుక్రవారం రోజు పరామ ర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .అనంతరం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ కార్యకర్త కల్లేపల్లి రమేష్ ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు .కిడ్నీ సమస్యతో బాధపడుతున్న దోనకంటి గాంధీ గౌడ్ ఎమ్మెల్యే ఈటెలను కలిసి తన ఆరోగ్య స్థితిని వివరించడంతో చలించిపోయిన ఈటెల గాంధీ గౌడ్ కు చికిత్స నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తన ఉదారత చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో ఈటెల వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ,బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడిమల్లేష్ ,బిజెపి మండల అధ్యక్షుడు సంపెలి సంపత్ రావు ,వల్లపు రవి ,ఎండి షఫీ , బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## టెట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

నిజామాబాద్, సెప్టెంబర్ 01(మనం న్యూస్) ఈ నెల 15న నిర్వహించనున్న టెట్ - 2023 (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ నెల 15 న టెట్ పరీక్ష కొనసాగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:00 గంటల వరకు మొదటి సెషన్ లో జరిగే పేపర్-1 పరీక్షకు జిల్లాలో 15,263 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే, రెండవ సెషన్ లో మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పేపర్-2 పరీక్షకు 11,573 హాజరు కానుండగా, 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ పట్టణాలతో పాటు డిచ్పల్లి, ఎడపల్లి లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినందున గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చేవిద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ ఆర్ఎం కు సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి ముందే అభ్యర్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ యాదిరెడ్డి హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్ష సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. టెట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ : 9030282993 ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్ఫూర్తిని కలిగించడమే బిజెపి లక్ష్యం



## బిజెపి రాష్ట్ర ఈసీ మెంబర్ నాగేశ్వర్ రెడ్డి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 1 (మనం న్యూస్)గ్రామాల్లోని ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి ని కలిగించడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ పార్టీ ఆదేశాలు,రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచనల మేరకు మేరా మాటి-మేరా దేశ్ అనే కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామం నుండి మట్టి సేకరణ కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలా పోరండ్ల గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మేరా మట్టి -మేరా దేశ్ అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడు తూప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన మేరా మట్టి- మేరా దేశ్ కార్యక్రమాన్ని ప్రతీ గ్రామంలో జరిపి విజయవంతం చేయాలని కోరారు. పార్టీలకతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరిని భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా చేతబట్టుకొని గ్రామంలోని కొంత మంది ఇంటికి వెళ్లి కార్యక్రమాన్ని వివరించి కలశంలో మట్టిని సేకరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, బీజేపీ నాయకులు చింతం శ్రీనివాస్, కామెర రవి, కందుకూరి విశ్వరూపం, మాడిశెట్టి వెంకటేష్, సత్యనారాయణ, వెలుగు మధు, పొన్నాల ఎల్లయ్య, తోడెంగ పర్శరాములు, బిజిలి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోల్ పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి



మంచిర్యాల,01, సెప్టెంబర్ ( మనం న్యూస్ ): సింగరేణి తో పాటు భారతదేశం లో ఉన్నా బొగ్గు గనుల్లో రిటైర్డ్ ఐన కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్ తో ఆల్ ఇండియా కోల్‌పెన్షనర్స్ అసోసియేషన్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ కేంద్ర కార్యాలయం తల్చుర్‌లో మరియు మహానది కోల్ ఫీల్ జగన్నాథ్ ఏరియాలో రిటైర్డ్ కార్మికులుశుక్రవారం భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. సింగరేణి లోని పెన్షనర్స్ అసోసియేషన్ కూడా నిరసన తెలిపింది.నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి ట్రేడ్ యూనియన్ లోని నాయకులు తలుచుకుంటే ఎంతటి పనేనాసాధిస్తారని ఇటీవల కుదుర్చుకున్న 11వ వేజ్ బోర్డు ఒప్పందం దీనికి నిదర్శనమని, వేతన బకాయిలు ఒకేసారి చెల్లించాలని అన్ని సంఘాలు కూడాయాజమాన్యంపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నందుకు దన్యవాదాలు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల అపరిమితఉచిత వైద్య సౌకర్యాలు కల్పించుటకు తీసుకుంటున్న చర్యలు ఏమి కనిపించడంలేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ సమస్యలు పరిష్కరించాలని, ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించుటకు యాజమాన్యంతోసంప్రదించి ఒప్పందం చేసుకోవాలని అన్ని యూనియన్ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



## ఘనంగా రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకల్లో కళాశాల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, లెక్చరర్లు, విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్స్, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు.

## ఏ.సి.బి తనిఖీ లపై విచారణ, ప్రభుత్వానికి నివేదిక

### డిటిసి ఏం.చంద్ర శేఖర్ గౌడ్



తిమ్మాపూర్, సెప్టెంబర్ 1 (మనం న్యూస్)కరీంనగర్ రవాణ శాఖ కార్యాలయం లో గత 2016 సంవత్సరంలో జరిగిన ఏ.సి.బి తనిఖీ లపై విచారణ జరుపుతున్నట్లు ఎంక్వైరీ ఆఫీసర్, ఉప రవాణ కమీషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు.శుక్రవారం ఆర్టిఏ కార్యాలయంలో మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... గత 2016 సం. లో జరిగిన తనిఖీ ల తర్వాత 8 మంది సిబ్బంది పై చార్జ్ మెమో జారీ చేయడం జరిగిందని, అప్పుడు వచ్చిన ఆరోపణలను విచారించడానికి ప్రభుత్వం తనను విచారణాధికారిగా నియమించడం జరిగిందని,ఏ.సి.బి తనిఖీ లపై విచారణను 10 రోజుల్లో ముగించి ప్రభుత్వానికి నివేదిక ను అందజేస్తానని మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు.

# తనను గెలిపించాలని న్యాయవాదులను కోరిన ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్ సెప్టెంబర్ 1, (మనం న్యూస్): వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ లో న్యాయవాదులతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత నాలుగు సార్లు వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని, ప్రతి ఎన్నికల్లోను తక్కువ మెజారిటీతో ఓటమి చెందుతున్న విషయం గుర్తుచేశారు. ఈ సారి తనను తప్పక గెలిపించాలని కోరారు. నియోజకవర్గం లో అన్ని రంగాల అభివృద్ధి కి కృషి చేస్తానని, మేధావులైన న్యాయవాదులు తనకు మద్దతు ఇచ్చి, తన గెలుపులో కు భాగస్వామ్యం కావాలని కోరారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, సాగునీటి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నాలుగు సార్లు ఓడి పోయినా ప్రజల మధ్యలో ఉంటూ, ప్రతి సమస్యలోను పాలు పంచు కుంటున్నానన్నారు. స్థానికంగా ఉన్న తనకు ఒక్కసారి ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాదులు నెరేళ్ల తిరుమల గౌడ్, నాగుల సత్యనారాయణ, పొత్తూరి అనిల్ కుమార్, రేగుల దేవేందర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు



గడ్డం సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి నక్క దివాకర్, న్యాయవాదులు సుజీవన్, నర్సింగ రావు, కటకం జనార్దన్, రజనీ కాంత్, జంగం అంజయ్య, రాజ్ కుమార్, బొడ్డు ప్రశాంత్, సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.